క్లుప్తంగా

ఎంపీని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



ఎంపీ రఘునందన్‌రావును పరామర్శిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు, పార్టీ నాయకులు

నర్సాపూర్: మెదక్ ఎంపీ రఘునందన్‌రావును సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు శ్రీనివాస్, సిద్ది రాంలు, శేఖర్, నారాయణరెడ్డి, అరవింద్ తది తరులున్నారు. ఎంపీ తన కాలుకు హైదరాబా ద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే.

అంతర పంటల సాగుతో అధిక లాభాలు

ఏడీఏ రాంప్రసాద్



టేక్మాల్‌లో పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని రైతులు అంతర పంటల సాగుతో అధిక లాభాలు పొం దవచ్చని పెద్ద శంకరంపేట ఏడీఏ రాంప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన టేక్మాల్‌లోని కమ్మరి రాములు ఆయిల్‌పామ్ సాగులో అం తర పంటగా వేసిన పెసరను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాం ప్రసాద్ మాట్లాడుతూ అంతర పంటలు సాగు తో అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు అంతర పంటల సాగుపై ఆసక్తి చూపా లని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలను సలహాలను కూడా తీసుకోవాలని చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరిట డబ్బులు వసూలు

మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): ఇందిరమ్మ ఇళ్లపే రిట డబ్బులు వసూలు చేస్తున్నారని వెంటనే ఇలాంటి చర్యలను మానుకోవాలని నార్సింగి మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. నార్సింగి కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ లబ్ధి దారుల వద్ద పైసలు వసూలు చేస్తున్నారనే విషయం సామాజిక మాధ్యమాల్లో చర్చనీ యాంశంగా మారింది. దీంతో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ఇంది రమ్మ కమిటీసభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎవరివద్దా పైసలు వసూలు చేయ వద్దన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తుంది ఎవరో పేర్లు ప్రక టించాలని కోరారు. డబ్బులు వసూలు చేసిన వారిపై ఆధారాలుంటేనే ఆరోపణలు చేయా లని హితవు పలికారు. సమావేశంలో టీపీసీసీ సేవాదళ్ కార్యదర్శి యాదగిరి, మండల కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల అధికారిగా మన్ననలు పొందారు

చిన్నశంకరంపేట(మెదక్): తహసీల్దార్ మన్నన్ ప్రజల అధికారిగా మన్ననలు పొందారని కలె క్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం చిన్న శంకరంపేటలో ఆయన పదవీ విరమణ సభకు హాజరై మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఉండి నిజాయితీగా పనిచేశారని అభినందిం చారు. మంచి అధికారిని ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఆర్డీఓ రమాదేవి, జిల్లాలోని తహ సీల్దార్లు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కాం గ్రెస్ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, నాయకులు గోపాల్ రెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

మెప్మా పీడీగా బాధ్యతల స్వీకరణ

మెదక్ కలెక్టరేట్: మెప్మా పీడీగా హన్మంతరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పీడీగా పనిచేసిన ఇందిరా రంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న హన్మంతరెడ్డి డిప్యూటేషన్‌పై మెదక్‌కు వచ్చారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ నరేందర్‌గౌడ్

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌ను తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను ఎస్‌ఐ సుభాష్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

మండలేశ్వరస్వామికి బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మండల పరిధిలోని ఎల్కపల్లి గ్రామ సమీపంలోని శ్రీ మండలేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమ వారం వెల్దుర్తి గ్రామం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయం వరకు రజకసంఘం ఆధ్వర్యం లో మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకె ళ్లారు. ఈ సందర్భంగా భక్తులు దేవతామూర్తు లకు బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

వెల్దుర్తి(తూప్రాన్) :

వసతి గృహాల్లో మౌలిక వసతులు

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- తూప్రాన్ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



హాస్టల్‌లో వంటకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

తూప్రాన్: జిల్లాలోని వసతి గృహాల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కలిగి ఉన్నాయని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని టోల్‌ప్లాజా సమీపంలో సాంఘిక సం క్షేమ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వస తులు మెనూ, స్టోర్ రూం, నిత్యావసర వస్తువులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అన్నిరకాల వసతులు కలి ్పస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు, నోట్ బుక్స్, యూనిఫాం అందిస్తున్నట్లు తెలి పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను హాస్టల్స్‌కు పంపించి గుణాత్మక విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూతో పాటు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలి పారు. కాగా హాస్టల్‌లో కొన్ని ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు కావాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకో వాలని వార్డెన్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహ సీల్దార్ శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ శేషాద్రి పదవీ విరమణ కార్యక్రమం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు అందించిన సేవలను ఎప్పుడు గుర్తుంచుకుం టారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ సత్యనా రాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



వరి నాటు వేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): పేదల సంక్షేమా నికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మండలంలోని కొర్విపల్లిలో ఇం దిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్లలో పేదల కోసం ఒక్క ఇల్లు నిర్మించలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదల సంక్షేమంపై దృష్టిసారించింద న్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దామోదర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్య నారాయణ, మాజీ ఎంపీపీ అరుణ, మాజీ రాజిరెడ్డి, యాదవరావు, పుల్లారావు, రామ చంద్రం, ఉదయ్ తదితరులు మోహన్‌నా యక్ పాల్గొన్నారు. అనంతరం పంటపొలా ల్లో నాట్లు వేస్తున్న మహిళా రైతులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. రుణమాఫీ, రైతు భరోసాపై ఆరా తీశారు. త్వరలోనే భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందనుందన్నారు. రైతులకు ఎలాంటి సమ స్యలున్న తనతో నేరుగా మాట్లాడాలని సూచించారు.

నిబంధనలకు లోబడే ఫీజు వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

రామాయంపేట(మెదక్): ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో ప్రైవేట్ పాఠశా లల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫీజు వసూళ్ల విషయంలో ఇటీవల ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ మేరకు అన్ని స్కూళ్లకు సంబంధించి విద్యార్థుల వివరాలు ఎంఈవో కార్యాలయలో అప్పగించాలని ఆదేశిం చారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఫీజులు వసూలు చేయాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ సూచన మేరకు సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ప్రతిని వారికి అందజేశారు. సమావేశంలో పలు ప్రైవేట్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

అందరు కలిసి మెలిసి ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

నర్సాపూర్ రూరల్: కుల వివక్షకు పోకుండా అం దరూ కలిసి మెలిసి ఉండాలని తహసీల్దార్ శ్రీని వాస్, ట్రైనీ ఎస్సై శిరీష గ్రామస్తులకు సూచించారు. సోమవారం సివిల్స్ రైట్స్‌డే సందర్భంగా మం డలంలోని ఇబ్రహీంబాద్‌లో గ్రామస్తులకు అవ గాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలి సిమెలిసి ఉండాలని సూచించారు. ఎవరైనా వివ క్షకు గురైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు ఆయా రకాల చట్టా లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరాంరెడ్డి, కొండల్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖలో అక్రమాలను అరికట్టాలి

మెదక్ కలెక్టరేట్: జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో బ్రోకర్ల జోక్యాన్ని అరికట్టి, వాహనాదారులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జోరుగా అక్రమాలు జరుగుతున్నా.. జిల్లా రవాణా శాఖ అధికారి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తప్పుడు పత్రాలతో డబ్బులు తీసుకుంటూ డ్రైవింగ్ రాని వారికి లైసెన్స్‌లు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి రవాణాశా ఖలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళ నలు చేపడుతామని హెచ్చరించారు. కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు బాల్‌రాజ్, లక్ష్మణ్, సంజీ వులు, రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుకు ప్రాధాన్యం



రైతులకు సూచనలు చేస్తున్న గంగామల్లు

శివ్వంపేట(నర్సాపూర్): రైతులు సేంద్రియ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నర్సాపూర్ ఇన్‌చార్జి వ్యవ సాయ సహాయ సంచాలకులు గంగామల్లు అన్నారు. సోమవారం శివ్వంపేటలోని రైతు వేది కలో వానాకాలం పంటపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నారుమడిలో తీసుకోవా ల్సిన మెలకువలు, పంటల యాజమాన్యంపై అవ గాహన కల్పించారు. రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఈఓఎస్ వినీత భవాని, మౌనిక పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ సేవలు అభినందనీయం



దామోదర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ సేవలు అభినం దనీయమని అధ్యాపకులు, విద్యార్థులు కొనియా డారు. సోమవారం దామోదర్ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఆయన మూడు దశా బ్దాలుగా సేవలు అందిస్తున్నారని, ఎన్‌సీసీ, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా సేవలు చేశారని ప్రశం సించారు. ఎనిమిదేళ్లుగా కళాశాల అభివద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు మెమెుంటోలు అందజేసి ఘనంగా సన్మా నించారు. అధ్యాపకులు అదెప్ప, రమేశ్, సమీరా, సురేశ్‌కుమార్, రుక్మిణి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత



విద్యార్థులతో దాతలు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఖైరతాబాదుకు చెందిన అయ్యప్ప సేవా సంఘం సభ్యులు సోమవారం బ్యాగులు, స్టేషనరీ అందజే శారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సంఘం అధ్య క్షుడు వెంకటేశ్వరశర్మ కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ రావు, దుర్గేశ్ తదితరులు ఉన్నారు.

7 నుంచి ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకుడు విజయ్

అల్లాదుర్గం(మెదక్): ఎంఆర్‌పీఎస్‌ను స్థాపించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జూలై 7 నుంచి ఆవి ర్భావ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు విజయ్ తెలిపారు. సోమవారం అల్లాదుర్గంలో ఎంఆర్‌పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హక్కుల కోసం, ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసి సాధించారన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ఉద్యమాలు చేపట్టిన ఘనత ఎంఆర్‌పీఎస్‌దేనన్నా రు. మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మురళి, ఎంఆర్‌పీఎస్ నాయకులు బల్‌రాం, బాల కిషన్, సాయిలు, రాజు, రమేశ్, సాయిలు, కిష్టయ్య పాల్గొన్నారు.

తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు నర్సాపూర్ విద్యార్థి



అనంతరావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

నర్సాపూర్: తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు తమ కాలేజీ విద్యార్థి ఎంపికయ్యాడని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ చదువుతున్న అనంతరావు తైవాన్‌లోని నేషనల్ చెం గ్ కుంగ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ తెవాన్ ఎక్స్‌పీరియెన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యాడని, పలు పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొంటాడని సోమవారం వారు తెలిపారు. అనం తరావును సొసైటీ చైర్మన్ విష్ణురాజు, కార్యదర్శి ఆదిత్యవిస్సాం, రిసెర్చ్ డీన్ రాజు, కెమికల్ ఇం జనీరింగ్ హెడ్ బానురాధిక అభినందించారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

డీఈఓ రాధాకిషన్



పదవీ విరమణ పొందుతున్న అజితను సన్మానిస్తున్న డీఈఓ

పెద్దశంకరంపేట(మెదక్)/చేగుంట(తూప్రాన్): ఉపాధ్యాయులే సమాజ మార్గ నిర్దేశకులు అని డీఈఓ రాధాకిషన్ అన్నారు. సోమవారం మండ లంలోని ముసాపేట జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నీల కంటి విజయ్‌కుమార్ పదవీ విరమణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. 40 ఏళ్లుగా ఈ ప్రాంతం లో విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేని వన్నారు. అనంతరం చేగుంట మండలంలోని చం దాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయురాలు అజిత పదవీ విరమణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు అందిం చే ఉత్తమ సేవలను విద్యార్థులు, తల్లిదండ్రులు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ప్రతి ఉపా ధ్యాయుడు అంకితభావంతో పనిచేసి ప్రజల మన్న నలు పొందాలన్నారు. ఎంఈఓ నీరజ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కలి ్పంచేందుకు మంగళవారం నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రతీ గ్రామ పంచాయతీలో క్యాంపులు నిర్వహించాలని బ్యాంకు అధికారులను ఆదేశిం చారు. అందుకు అవసరమైన రోజువారీ షెడ్యూ ల్‌ను జిల్లా అధికారులకు అందజేశారు.

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నర్సాపూర్: స్థానిక తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నర్సాపూర్, కొల్చారం మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. ఆమె వెం ట బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, సత్యంగౌడ్, నయీమ్. భిక్షపతి, రాకేష్‌గౌడ్, మహ్మద్ తది తరులు ఉన్నారు.

◆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లా పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1995-96లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీ య సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 30 ఏళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న వీరు అదే పాఠ శాలలో కలుసుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలక రించుకున్నారు. ఆనాటి మధురస్మృతులను అం దరు కలిసి పంచుకున్నారు. వారికి విద్యబోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించా రు. అనంతరం అందరికీ జ్ఞాపికలను అందజేశారు.

◆ ఇసుక డంప్ సీజ్

తూప్రాన్: అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ-2 యాదగిరి సోమవారం తెలి పారు. గుండ్రెడ్డిపల్లి శివారులోని హల్దీవాగు పక్కన అక్రమంగా ఇసుక డంప్ నిల్వచేయగా.. నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు సంఘ టనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిర్వా హకుడు విష్ణువర్ధన్‌రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ చెప్పారు.

◆ మహిళల, బాలికల భద్రత కోసమే షీటీమ్స్ : ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

మెదక్ మున్సిపాలిటీ: మహిళలు, బాలికల భద్రత కోసమే షీటీమ్స్ పనిచేస్తున్నాయని ఎస్పీ డీవీ శ్రీని వాసరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. షీటీమ్స్ ఆధ్వర్యంలో జూన్‌లో నిర్వహిం చిన అవగాహన కార్యక్రమాలను ఆయన వివరిం చారు. జిల్లాలో 3 ఎఫ్ఐఆర్, 13 ఈ-పెట్టి కేసులు నమోదు చేసి, మరో 72 మందిని పట్టుకొని కౌన్సె లింగ్ ఇచ్చినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరిం చారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లా డినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన మహిళలు, బాలికలు వెంటనే 100, షీటీమ్ వాట్సాప్ నంబర్ 8712657963కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. తూప్రాన్, మెదక్ డీఎస్పీల ఆధ్వర్యం లో ఈ బృందాలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

◆ ఏడుపాయల మాజీ డైరెక్టర్ మృతి

పాపన్నపేట(మెదక్): గుండెపోటుతో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మాదగల్ల కిష్టయ్య (55) మృతిచెం దిన సంఘటన మండల పరిధిలోని పాత లింగాయ పల్లిలో సోమవారం జరిగింది. ఉదయం ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మెద క్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు గంటపాటు సీపీఆర్ చేసినప్పటికీ గుండె ప్రతిస్పందించ లేదు. దీంతో మరణించినట్లుగా వైద్యులు ప్రకటించారు. కాగా అతడి భార్య రాణి తాజా మాజీ సర్పంచ్, అతడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కిష్టయ్య మరణం పార్టీకి తీరని నష్టమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

ప్రజలంతా కలిసుండాలి

ప్రజలంతా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసి మెలిసి ఉండాలని సివిల్ రైట్‌డే సందర్భంగా పలువురు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతిని ధులు, అధికారులు మాట్లాడుతూ.. ప్రజ లంతా సమానమేనని అన్నారు. ఎలాంటి కుల, మత వివక్ష లేకుండా కలిసి ఉండాలని సూచించారు. రెండు గ్లాసుల పద్ధతి, కులబహిష్కరణ లాంటివి చేయ వద్దని సూచించారు.



కొడిపల్లి: రాజిపేటలో సివిల్‌రైట్స్‌డే సందర్భంగా..